# తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెన్స్ మిషన్ (టీమ్), యాదాద్రి భువనగిరి జిల్లా.

జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, రూమ్ నెంబర్ F8, జిల్లా ప్రభుత్వ కార్యాలయాల సముదాయము,యాదాద్రి భువనగిరి జిల్లా.

## <u>పత్రికా ప్రకటన</u>

తేది : 15-09-2026.

.......................................................................................................................

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈ దిగువ పేర్కొన్న విభాగాల్లో ఖాళీగా ఉన్న (70) పోస్టులకు పొరుగు సేవల పద్ధతిలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి జిల్లా గారి అనుమతితో దరఖాస్తులు స్వీకరించబడును. కావున జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు https://yadadri.telangana.gov.in/ వెబ్సైట్ నుంచి దరఖాస్తును డౌన్లోడ్ చేసుకొని జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం యందు గల తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్ మిషన్ కార్యాలయం, రూమ్ నెంబర్ F8, మొదటి అంతస్తు, కలెక్టరేట్ నందు దరఖాస్తును సమర్పించగలరు. (పూర్వము టీం ఆఫీసు నందు లేదా ప్రజావాణి యందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మరియు పూర్వము వైద్య కళాశాలలోని ఖాళీలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కూడా మళ్లీ వెబ్సైట్ నుంచి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొని దరఖాస్తు చేయవలెను).

పోస్టుల వివరములు మరియు అర్హతలు:

| క్రమ సంఖ్య | పోస్టు పేరు | పోస్టుల సంఖ్య | అర్హతలు | వేతనం (రూ.) |
|---|---|---|---|---|
| 1 | Speech Therapist | 1 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి Bachelor of Audiology and Speech Language Pathology (BASLP) ఉత్తీర్ణత ధృవపత్రం కలిగి ఉండాలి.<br>2. Telangana Para Medical Board లో నమోదై (registered) ఉండాలి. | Rs.22,750/ |
| 2 | Psychiatric Social Worker | 1 | 1. . గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి PG లో BSC MSW లో ఉత్తీర్ణత ధృవపత్రం కలిగి ఉండాలి | Rs.22,750/- |
| 3 | Lab Technician | 1 | 1. . గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి B.Sc MLT లేదా DMLT ఉత్తీర్ణత ధృవపత్రం కలిగి ఉండాలి.<br>2. Telangana Para Medical Board లో నమోదై ఉండాలి. | Rs.22,750/- |
| 4 | ECG TECHNICIAN | 1 | . గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి Science Group తో Intermediate (10+2) మరియు ECG Technician Course లో Diploma కలిగి ఉండాలి (లేదా) Science Group తో B.Sc డిగ్రీ మరియు UGC చే గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి Neuro Technology లో PG Diploma కలిగి ఉండాలి. | Rs.22,750/- |
| 5 | Dental Technician | 1 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి B.Sc. DT డిగ్రీ లేదా Bachelor of Dental Surgery (BDS) ఉత్తీర్ణత కలిగి ఉండాలి.<br>2. Telangana Para Medical Board లో నమోదై ఉండాలి. | Rs.22,750/- |
| 6 | Child Psychologist (Paediatrics) | 1 | 1. Psychology లో PhD లేదా PPsyD కలిగి ఉండాలి దానితో పాటు Child Psychology లేదా Clinical Psychology లో స్పెషలేజేషన్ కలిగి ఉండాలి.<br>2. Telangana Para Medical Board లో నమోదై ఉండాలి. | Rs.22,750/- |
| 7 | Audiometry Technician (ENT) | 1 | 1. . గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి Diploma in Audiometry Technician ఉత్తీర్ణత కలిగి ఉండాలి. | Rs.22,750/- |

Scanned with OKEN Scanner

| | | | | |
|---|---|---|---|---|
| | | | 2. Telangana Para Medical Board లో నమోదై ఉండాలి. | |
| 8 | Tailor | 1 | 1. 10వ తరగతి లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత కలిగి ఉండాలి.<br>2. Tailoring లో ITI Certificate కలిగి ఉండాలి దానితో పాటు రిజిస్ట్రేషన్ లైసెన్స్ కలిగి ఉండాలి. | Rs.19,500/- |
| 9 | Record Clerk / Record Assistant | 1 | మెడికల్ రికార్డ్స్ డిప్లొమా + అనుభవం + 10వ తరగతి ఉత్తీర్ణత లేదా దానికి సమానమైన అర్హత. | Rs.19,500/- |
| 10 | RADIOGRAPH ER TECHNICIAN | 1 | C.R.A. (Certified Radiological Assistant) కోర్సు చేసిన Dark Room Assistant (లేదా) Science Group తో ఇంటర్మీడియట్ మరియు UGC గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి Imaging Technology లో PG Diploma కలిగి ఉండాలి. | Rs.22,750/- |
| 11 | PLUMBER | 1 | ITI సర్టిఫికేట్ (సంబంధిత ట్రేడ్‌లో) ప్రభుత్వ గుర్తింపు పొందిన కళాశాల నుండి | Rs.19,500/- |
| 12 | O.T Technician (Anaesthesia) | 2 | 1. Medical Sterilization Management & Operation Theatre Technician లో Diploma కలిగి ఉండాలి.<br>2. Telangana Para Medical Board లో నమోదై ఉండాలి. (with up to date renewal) | Rs.22,750/- |
| 13 | Museum Assistant cum Artist | 1 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి Bachelor of Fine Arts (BFA) డిగ్రీ కలిగి ఉండాలి.<br>2. Telangana Para Medical Board లో నమోదై ఉండాలి. | Rs.19,500/- |
| 14 | Driver | 6 | 1. 10th Certificate తో Heavy Driving License ఉండాలి మరియు డ్రైవింగ్ రంగంలో 3-4 సంవత్సరాల అనుభవం వున్న వారికి ప్రాదాన్యత ఇవ్వబడుతుంది. | Rs,19,500/- |
| 15 | DATA ENTRY OPERATOR | 16 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం /సంస్థ నుండి డిగ్రీ కలిగి ఉండాలి.<br>2. గుర్తింపు పొందిన సంస్థ నుండి Computer Application లో Diploma కలిగి ఉండాలి.<br>3. గంటకు కనీసం 8000 key depressions వేగం కలిగి ఉండాలి. | Rs.19,500/- |
| 16 | CARPENTER | 1 | ITI సర్టిఫికేట్ (సంబంధిత ట్రేడ్‌లో) ప్రభుత్వ గుర్తింపు పొందిన కళాశాల నుండి | Rs.19,500/- |
| 17 | BLOOD BANK TECHNICIAN | 3 | ప్రభుత్వ గుర్తింపు పొందిన కళాశాల నుండి బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ కోర్సులో డిప్లొమా కలిగి ఉండాలి.<br>Telangana Para Medical Board లో నమోదై ఉండాలి | Rs.22,750/- |
| 18 | Barber | 3 | 1. 10వ తరగతి లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలి.<br>2. సంబంధిత వృత్తిలో ఒక సంవత్సరం అనుభవం ఉండాలి. | Rs.19,500/- |

Scanned with OKEN Scanner

| | | | | |
|---|---|---|---|---|
| 19 | Audio Visual Technician (Central Photographic cum Audio Visual) | 1 | 1. Audio Visual Technology లో Degree / Bachelor of Arts in Audio Visual Technology లో ఉత్తీర్ణత కలిగి ఉండాలి.<br>2. Telangana Para Medical Board లో నమోదై ఉండాలి. | Rs.15,600/- |
| 20 | Ward Boy | 2 | 1. 10వ తరగతి లేదా దానికి సమానమైన పరీక్ష ఉత్తీర్ణత కలిగి ఉండాలి. | Rs.15,600/- |
| 21 | Theatre Assistant | 3 | 1. 10వ తరగతి లేదా దానికి సమానమైన పరీక్ష ఉత్తీర్ణత కలిగి ఉండాలి.<br>2. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుండి ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి. | Rs.19,500/- |
| 22 | OFFICE SUBORDINATE | 14 | 1. 10వ తరగతి లేదా దానికి సమానమైన పరీక్ష ఉత్తీర్ణత కలిగి ఉండాలి. | Rs.15,600/- |
| 23 | Lab Attendant | 4 | 1. 10వ తరగతి లేదా దానికి సమానమైన పరీక్ష ఉత్తీర్ణత కలిగి ఉండాలి.<br>2. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ Lab Attendants Course సర్టిఫికేట్ కలిగి ఉండాలి.<br>3. ఇంటర్మీడియేట్ బోర్డు అందించే Certified Lab Attendants Course (Medical Lab Assistant Vocational Course) సర్టిఫికేట్ కలిగి ఉండాలి. | Rs.15,600/- |
| 24 | Dhobi / Packer | 3 | 1. 10వ తరగతి లేదా దానికి సమానమైన పరీక్ష ఉత్తీర్ణత కలిగి ఉండాలి.<br>2. సంబంధిత వృత్తిలో వైద్యశాలలు /కళాశాలలు/విద్యా సంస్థల యందు ఒక సంవత్సరం పని చేసిన అనుభవం కలిగి ఉండాలి. | Rs.15,600/- |
| మొత్తం పోస్టులు | | 70 | | |

పై పోస్టులను మెరిట్, రోస్టర్ మరియు నిర్దేశించిన పోస్టులకు పైన తెలిపిన అర్హతల ఆధారముగా భర్తీ చేయబడును. కావునా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన 18 నుండి 44 సంవత్సరాల వయస్సు కలిగి పై అర్హతలు కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తుతో పాటు పైన తెలిపిన అన్ని విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్స్, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవపత్రం, ఆధార్ కార్డు, ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు బోనాఫైడ్ సర్టిఫికెట్స్ కాపీలు జతపరచి జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయము నందు గల తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెన్స్ మిషన్ (టీమ్) కార్యాలయములో 16-09-2026 నుండి 23-09-2026 సాయంత్రం 5 గంటలలోపు పని దినములలో సమర్పించగలరు. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చినవి స్వీకరించబడవు. పూర్తి వివరాలకు టీం ఆఫీస్, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం నందు లేదా https://yadadri.telangana.gov.in/ సంప్రదించగలరు.

గమనికలు:

1.దరఖాస్తుతో పాటు దరఖాస్తు రుసుము రూ.50/- (యాబది రూపాయలు మాత్రమే) చెల్లించవలెను దరఖాస్తు రుసుము నగదు రూపములో మాత్రమే స్వీకరించబాడును (ఆన్లైన్ చెల్లింపులు స్వీకరించబడవు)

Scanned with OKEN Scanner

2. పైన తెలిపిన ఖాళీలకు యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవలెను ఈ జిల్లాకు వివాహము చేసుకొని నివసించే అభ్యర్థులు బోనాఫైడ్ సర్టిఫికెట్స్ బదులు నివాస ధృవీకరణ పత్రం దరఖాస్తుకు జతపరచవలెను.

3. దరఖాస్తులు వ్యక్తిగతముగ సమర్పించవలెను పోస్ట్ ద్వారా గాని ఆన్లైన్ ద్వారా గాని స్వీకరించబడవు.

4. పైన తెలిపిన ఖాళీలకు నిర్దేశించిన అర్హతలు గల దరఖాస్తులు మాత్రమే స్వీకరించబడును నిర్ధేశించిన అర్హత కంటె తక్కువ ఉన్నను ఎక్కువ ఉన్నను దరఖాస్తులు స్వీకరించబడవు.

5.దరఖాస్తుదారులు https://yadadri.telangana.gov.in/ వెబ్సైట్ నందు ఈ కార్యాలయము నుండి పెట్టిన ఖాళీల వివరములు తెలుగు మరియు ఆగ్లంము నందు పరిశీలించి దరఖాస్తు చేసుకోనగలరు.

మెంబర్ సెక్రటరి, టిమ్,
O/C యాదాద్రి భువనగిరి జిల్లా

దీని ప్రతి:

శ్రీయుత జిల్లా పౌర సమాచార అధికారి గారికి అన్ని ప్రముఖ దినపత్రికలలో తేది 16.09.2026 ప్రచురణ నిమిత్తము కోరనైనది.

Information & Public Relations Department
Yadadri Bhuvanagiri